కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -ముత్తుకూరు :విద్యుత్ రంగంలో పదేళ్ల నుంచి పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేదంటే ఆందోళన చేస్తామని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హెచ్చరించారు. బుధవారం ముత్తుకూరులోని ఎపి జెన్‌కో సిఇ సుధీర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు.విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరినీ ఫర్మినెంట్ చేయాలని, 2022 పిఆర్‌సి వేతనాలు, అరియర్స్ వెంటనే చెల్లించాలని దాదాపు పది డిమాండ్లను ఆయన ముం దుంచారు. ఇప్పటికి అనేక సార్లు విన్నవించామని, ఇప్పటికైనా స్పందించకుంటే ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఆయన దృష్టికి తెచ్చారు. పరిశీలించి చేస్తానని ఆయన హామీనిచ్చారు. కార్యక్రమంలో గోగుల్ శ్రీనివాసులు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కార్పొరేషన్ బడ్జెట్ @ రూ.695 కోట్లు

వాడీవేడిగా చర్చలు - టిడిపి, వైసిపి నేతల వాగ్వాదం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేలా నూతన బడ్జెట్ రూపొందించామని కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి తెలిపారు. నగర పాలక సంస్థ సర్వసభ్య వార్షిక బడ్జెట్ సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్. ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వ హించారు. మేయర్ స్రవంతి జయవర్ధన్ అధ్యక్షతన 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అంచనాలు ప్రారంభ నిల్వ రూ. 121,30,89,764 కోట్లతో, జమలు రూ. 585,48,20,000 కోట్లతో కలిపి మొత్తం రూ. 706,79,09,764 కోట్లు జమలుగా ప్రతిపాదించి దానికి అనుగుణంగా 695,95,46,000 కోట్ల రూపాయల ఖర్చులను అంచనా వేసి బడ్జెట్ ను ప్రవేశపెట్టి, సర్వసభ్యుల ఆమోదాన్ని కౌన్సిల్ తీర్మానం నెం 437 ద్వారా ఆమోదించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నగర పాలక సంస్థ బడ్జెట్ కేటాయింపులు చేపట్టామని, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధిని చూపేందుకు ప్రణాళికాబద్ధంగా బడ్జెట్ ను రూపొందించి ఆమోదించామని మేయర్ ప్రకటించారు. తొలుత కొద్ది సేపు టిడిపి, వైసిపి కార్పోరేటర్లు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. కార్పోరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తమ ప్రాంతంలో రెండు, మూడు రోజులు నీళ్ల రావడం లేదని, అధికారులు నిద్రపోతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. టిడిపి సభ్యులు మరికొందరు దీనిని బలపరిచారు. కమీషనర్ సూర్యతేజ మాట్లాడుతూ గతంలో మెగా ఇంజనీరింగ్ పనులు చేసిందని, రూ 400 కోట్లు బిల్లులు చెల్లించామని, తరువాత పనులు నిలిచిపోవడంలో ఇబ్బంది ఏర్పడిందని తెలిపారు. తప్పుచేస్తే అదికారులపై చర్యలు తీసు కుంటామన్నారు. వైసిపి కార్పోరేటర్ బి. శ్రీనివాసులు మాట్లాడుతుండడగా టిడిపి నాయకులు అడ్డుపడ్డారు. తొలుత బడ్జెట్‌ను పూర్తిచేసిన తరువాత మిగిలిన విషయాలు మాట్లాడాలని చెప్పడంతో కొద్దిసేపు వైసిపి, టిడిపి కార్పొరేటర్ మధ్య వివాదం జరిగింది. వైసిపి కార్పొరేటర్ ఎం. గౌరి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కార్పొరేట్ ఆదాయంలో ఉందా లేదా నష్టంలో ఉందా తెలపాలని పట్టుపడ్డారు. రూ.125 కోట్లు ఆదాయంలో ఉందని చెప్పడంతో టిడిపి నాయకులు కావాలనే వైసిపిపై ఆరోపణలు చేశారని విమర్శించారు. కార్పొరేటర్ నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనేక అవినీతి, అక్రమాలు జరిగాయని, వాటిపై విచారణ జరపాలని పట్టుబట్టారు. అప్పుడు మీరు వైసిపిలో ఉన్నారు కదా అప్పుడు ఎందుకు అడగలేదని వైసిపి కార్పొరేటర్లు అడ్డం తిరిగారు. బడ్జెట్ సమావేశంలో వాడీ వేడి చర్చసాగిన తరువాత బడ్జెట్‌ను ఆమోదించారు.

మాట్లాడుతున్న మేయర్ పి స్రవంతి

త్వరలో జివికె ఇంటర్నేషనల్

స్కూల్ ప్రారంభం

మాట్లాడుతున్న కస్తూర్బిదేవి స్కూల్ యాజమాన్యం

తక్కువ ఖర్చులతో విద్యనందిస్తాం - కస్తూరిదేవి స్కూల్ కమిటీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

:నెల్లూరు నగరంలో అత్యంత అధునాతన వసతులతో కస్తూరి దేవి విద్యాలయ ప్రాంగణంలో జీవీకే ఇంటర్నేషనల్ బాలికల పాఠశాలను ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభించేందుకు అన్ని సిద్ధం చేయడం జరిగిందని కస్తూరి దేవి విద్యాలయాల కమిటీ కార్యదర్శి దొడ్ల శేషారెడ్డి తెలిపారు బుధవారం నెల్లూరులోని కస్తూరి దేవి గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కస్తూరి దేవి విద్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న జీవీకే ఇంటర్నేషనల్ స్కూలు పూర్తిగా సేవా దృక్పథంతో ఏర్పాటు చేస్తున్నామని ఇందులో ఎటువంటి లాభాపేక్షల తో కాదని పూర్తిగా మధ్యతరగతి ప్రజలకు అత్యంత అధునాతనమైన విద్యను అందించేందుకు కస్తూరిదేవి విద్య లయ కమిటీ నిర్ణయించిందన్నారు. అందుకోసం కమిటీ స్కూలుకు భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించగా ప్రముఖ వ్యాపారవేత్త జివి కృష్ణారెడ్డి 25 కోట్ల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ విద్యా సంస్థ పూర్తిగా కస్తూరిదేవి విద్యలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గతంలో ఉన్నటువంటి కస్తూరిదేవి బాలికల హైస్కూల్ యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని దీనిపైన వస్తున్న అపోహలకు ఎటువంటి తావు లేదని పూర్తిగా కమిటీ నిర్వహణ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. జీవీకే ఇంటర్నేషనల్ బాలికల పాఠశాల మాట్లాడుతూ నెల్లూరులో సీబీఎస్‌ఇ సిలబస్‌తో పూర్తిగా బాలికల కోసం ఏర్పాటు చేయబడినటువంటి ఈ జీవికే ఇంటర్నేషనల్ స్కూల్ నందు అత్యంత అధునాతనమైన వసతులతో ఈ విద్యా సంవత్సరం నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విద్య క్యాలెండర్ ప్రకారం రానున్న జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. కస్తూరి దేవి విద్యాలయ కమిటీ సభ్యులు పివి ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరులో సామాన్య ప్రజలకు ఉన్నతమైనటువంటి విద్యను అందించాలనే లక్ష్యంతో జీవికే రెడ్డి ఈ ఇంటర్నేషనల్ పాఠశాలను నెల్లూరులో ప్రారంభించాలని అందుకు కస్తూరిదేవి విద్యాలయ కమిటీ సహకారంతో భవన నిర్మాణాన్ని చేపట్టడమే కాక ఆ భవన నిర్మాణానికి యావత్తు కూడా ఆయన దాతగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. సమావేశంలో కస్తూరిదేవి విద్యాలయ కమిటీ సభ్యులు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉష రెడ్డి, పి.ఆదిశేషారెడ్డి, ఎంరామ్ శేఖర్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి నరేష్ పాల్గొన్నారు.

'బీద'కు ఘన సన్మానం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంఎల్‌సి బీద రవిచంద్ర యాదవ్‌కు ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి , కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి భారీ సన్మానం నిర్వహించారు. బుధవారం నగరంలో భారీ ర్యాలీ, అభినందన సభ ఏర్పాటు చేశారు. తొలుత బీద రవిచంద్ర నివాసం నుండి గుర్రపుబండి వాహనంలో శ్రీధర్‌రెడ్డి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. స్కూటర్ ర్యాలీతోపాటు, గజ మాలతో సత్కరించారు. అనంతరం రూరల్ ఎంఎల్‌ఎ కార్యాలయ ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ఆపార్టీ నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ శ్రీధర్‌రెడ్డితో తనకు 35 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. శ్రీధర్‌రెడ్డి ప్రతి కార్యకర్తకూ భరోసా కల్పించి, నెల్లూరు రూరల్‌ను మొదటి స్థానంలో నిలిపారన్నారు. ఒకే రోజు 105 శంకుస్థాపనలు ప్రజలతో చేయించి, చంద్రబాబు నాయుడు అభినందనలు అందుకున్నారన్నారు. పొట్టే పాళెం, ములుమూడి కలుజులపై వంతెనల నిర్మాణానికి బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో సైతం తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడేదానికి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడ్డ వ్యక్తి బీద రవిచంద్ర ఎంతో కృషి చేశారని శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆయనకు ఎంఎల్‌సి రావడం పట్ల పార్టీ కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం కలిగిందన్నారు.

రవిచంద్రను గుర్రపు వాహనంపై ఊరిగిస్తూ, గతమాలతో సత్కరించించన ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ఘనంగా సోమిరెడ్డి జన్మదిన వేడుకలు

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం నెల్లూరు, సర్వేపల్లి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున జరిగాయి. అల్లీపురంలోని ఆయన నివాసానికి పెద్ద ఎత్తున వెళ్లిన అభిమానులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు. వేదాయపాళెంలోని ఆయన కార్యాలయంలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించారు. యువత రక్తదానం చేశారు. ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. బొకేలు, పూలమాలలు, గజమాలలతో సత్కరించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని టిడిపి, జనసేన, బిజెపి, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. విద్యార్థులకు ఉపయో గపడేలా పుస్తకాలు, పేదల కోసం దుప్పట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు సోమిరెడ్డి అందజేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేసిన యువతను సోమిరెడ్డి అభినందిం చారు.వియానీ హోంలోని పలువురు చిన్నారులకు వినికిడి తెలుగుదేశం పార్టీ వైద్యుల విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాధాకష్ణయంత్రాలు పంపిణీ చేశారు. సోమిరెడ్డిపై పేరుతో చేసిన వెబ్ సైట్‌ను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఆవిష్కరించారు. విద్యార్థి రాజకీయాల నుంచి నేటి వరకు 40 ఏళ్ల ప్రజాజీవితానికి సంబంధించిన కీలక ఘట్టాలతో వెబ్ సైట్లో పొందుపరిచారు. సారా వ్యతిరేక ఉద్యమం, థర్మల్ పవర్ ప్రాజెక్టుల కాలుష్య వ్యతిరేక పోరాటం, రైతుల కోసం చేసిన అన్ని ఉద్యమాలు, కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణతో పాటు ఏపీ జెన్ థర్మల్ పవర్ ప్రాజెక్టు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలు, రాజకీయ జీవితంలో చేసిన అన్ని ప్రజా ఉద్యమాలకు వెబ్ సైట్ ఉంచారు. 153 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకంక్షలు తెలుపుతోన్న నాయకులు, కార్యకర్తలు

సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : రోడ్డు ప్రమాదంలో గాయపడిన దాసరి మధుసూదన్ రావు కు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయాన్ని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం అందజేశారు. అభాగ్యుల పాలిట ఆరాధ్య దైవంగా నారా చంద్రబాబునాయుడు నిలుస్తున్నారని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు తెలిపారు. కందుకూరు పట్టణ పరిధిలోని నాంచారమ్మ కాలనీకి చెందిన దాసరి మధుసూదన్ రావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చేరారు. నాంచారమ్మ కాలనీకి చెందిన టిడిపి నాయకులు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చేరిన విషయాన్ని, వారి ఆర్థిక స్తోమతను గురించి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు దగ్గరకు తీసుకెళ్లి వివరించారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆస్పత్రి ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.7 లక్షల ఎల్.ఓ.సి తక్షణమే మం జూరు చేయించి వారి భార్య జ్యోతి కి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ నాగేశ్వరరావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అధ్యక్షుడు అత్తంటి శివకష్ణ, చిలకపాటి మధు, గుమ్మ శివ, చుండూరి శ్రీను, చుంచు వేణు ఉన్నారు.

ఎల్ఓసి అందిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

వైసిపి శ్రేణులతో 'బుర్రా' భేటి

ప్రజాశక్తి-కందుకూరు

వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ బుధవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. కార్యకర్తల ,నాయకుల సమస్యలను మధుసూదన్ యాదవ్ అడిగి తెలుసుకున్నారు. నాయకులు కార్యకర్తలు వారికున్న సమస్యలను చెప్పారు. పార్టీ అభివృద్ధిపై ఆరా తీశారు.

వైసిపి నాయకులు,కార్యకర్తలతో మాట్లాడుతున్న బుర్రా

'బుర్రా'ను కలిసిన జూపూడి

వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను బుధవారం వైసిపి కార్యాలయంలో వైసిపి అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక,రాష్ట్ర రాజకీయాలపై, తొమ్మిది నెలల కూటమి పాలనపై వారి మధ్య చర్చ జరిగింది.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు జడ్‌పి బాయ్స్ హైస్కూల్లో 1973-74 సంవత్సరం 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల స్నేహ బందం ద్వారా ప్రతి సంవత్సరం మంచినీటి సరఫరా చేస్తోంది. ఈ ఏడాది కూడా మంచినీటి చలివేంద్రాన్ని కందుకూరు ఆర్‌టిసి బస్టాండులో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విశ్రాంత కంట్రోలర్ అచ్చుకాల పద్మారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రీజినల్ మేనేజర్ ఎం మురళీ బాబు, కందుకూరు డిపో మేనేజర్ ఆర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ శ్యాంప్రసాద్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనుమంతరావు, సిబ్బంది యజదాని తదితరులు పాల్గొనారు. 1973-74 పూర్వ విద్యార్థులు అయిన మంచిరాజు మురళీ, ముచ్చెలి ఉమా మహేశ్వరరావు, ఎస్‌కె సంధాని బాషా, గోనుగుంట. సుబ్రహ్మణ్యం, తుమ్మపూడి. సుబ్బయ్య, అక్కల ఉమామహేశ్వరరావు, తటవర్తి సత్యం, ఏకాంబరం. సత్యనారాయణ, ఎండి ముష్టాక్ అహమద్, చలువాది సత్యం ఉన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రైతులకు సూచనలు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలోని దారకనిపాడు, బసిరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు పలు సూచనలు చేశారు. నాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు శైలజ , అనీల్ వర్మ ఉన్నారు.

శ్రీనివాస్‌కు అభినందనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :న్యూ సమైక్య మ్యారేజ్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా గు న్నం శ్రీనివాస్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఆ సంస్థ రాష్ట్ర కమి టీ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కమిటీ ఎన్నికలు జరిగాయి.ఈ మేరకు జిల్లా అధ్యక్షులుగా తోటపల్లిగూడూరు మండలం, వరకవిపూడి గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తనను జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్న సభ్యులకు శ్రీనివాస్ కతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీని వాస్ ను సహచరులు అభి నందించారు. కాగా జిల్లా మ హిళా అధ్యక్షురాలుగా వి. రత్నమ్మను ఎన్నిక చేశారు.ఎన్నికల పరిశీలకులుగా. నారా యణ, సాయి ప్రసాద్, సిద్దేస్వ ర్ వేంకటాద్రి ఉన్నారు.

కేసులకు భయపడను..

వైసిపి జిల్లా అధ్యక్షులు 'కాకాణి'

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నా పై అక్రమ కేసులు మోపి జైలుకు పంపడానికి టిడిపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఇటువంటి కేసులకు భయపడే ప్రసక్తే లేదని వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం కాకాణి నివాసానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఆయన్ను అరెస్టు చేస్తారనే ఆందోళనతో ఉదయం నుంచి సాయంత్రం వరకు నాయకులు, కార్యకర్తలు అక్కడే ఉన్నారు. వారిని ఉద్దేశించి కాకాణి మాటా ్లడుతూ రాజకీ యాల్లో జగనన్నే నా ధైర్యం.. నాఆస్తి అన్నారు. నా కోసం రేయింబవళ్లు నిద్రాహారాలు మాని, జాగారాలు చేయడం చూస్తుంటే, నా జన్మ ధన్యమైం దనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. వారు నాపట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాలు జీవితంలో మరువలేనివన్నారు.

కాకాణితో కార్యకర్తలు, అభిమానులు

భానుడి భగభగలు..

చలి వేంద్రాలకు నోచని బస్టాండ్ - నిద్ర మత్తులో పంచాయతీ అధికారులు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు అధికం కావటంతో బయట పనులు ఉన్న ప్రజలు ఎండ తీవ్రత తో వడ దెబ్బలు తగులుతూ అనారోగ్యం బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలు ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రతి గ్రామంలో పంచాయితి అధికారులు చలివేద్రాలు ఏర్పాటు చేసి బాటసారులకు తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పంచాయితీ రాజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఎండలు తీవ్రంగా ఉన్న మండల పరిధిలోని మండలంలోని జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. సంబంధిత అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదు. చలివేద్రాలు ఏర్పాటు చేయటంలో పంచాయతీ అధికారులు మీనమేషాలు లెక్కిస్తూ పబ్బం గడుపుకొంటున్నరే గానీ క్షేత్ర స్థాయిలో చలివేద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆశయాలు నెరవేర్చి ప్రజల దాహార్తి తీర్చాలని ఆలోచన రావటం లేదని పలువురు విమర్శలు చేస్తున్నారు. ప్రజలకు మౌలిక వసతులలో ఒకటైన తాగునీరు సక్రమంగా అందజే యటము లో పూర్తిగా విఫలమయ్యారని, కనీసం చలివేద్రాలు ఏర్పాటు చేయటం లో కూడా అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించటం సిగ్గుచేటని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చలివేద్రాలు పెట్టేలా అధికారులకు సిపార్స్ చేసి ప్రజలకు మంచినీరు ఎండల్లో దొరికేల చూడాలని ప్రజలు కోరుతున్నారు.

బస్టాండు సెంటర్‌లో చలివేంద్రం లేని దృశ్యం

కార్యకర్తలకు న్యాయం చేస్తాం..

ప్రజాశక్తి-కందుకూరు

టిడిపి విజయం కోసం కష్టపడిన కార్యకర్తలకు న్యాయం చేస్తానని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. కందుకూరు నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు తో కలిసి బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఇచ్చిన మాట మేరకు కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని ఆచరణలో పెట్టేందుకు కషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర టిడపి ఆదేశాల మేరకు ప్రతి బుధవారం కందుకూరు నియోజకవర్గ టిడిపి కుటుంబ సభ్యులతో కలిసి సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు.కార్యకర్తే అధినేత అనే మాటలను తెలుగుదేశం పార్టీ ఆచరణలో పెడుతోందన్నారు. ఇకపై ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంచలన నిర్ణయం తీసుకున్నారన్నారు. పట్టణంలో అభివద్ధి కొరకు సమగ్ర ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు ఎంఎల్ఎ తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పుడు శ్రీనివాసరావు, గుండవరపు నరసిహరావు,పిడికిటి రఘునాధరావు,తల్లపనేని రవీంద్రబాబు, క్లస్టర్ ఇన్చార్జిలు చిలకపాటి మధు వడ్డెళ్ళ రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, మోదడుగు వెంకటేశ్వర్లు, ముచ్చు వేణు, షేక్ సలాం, పులి నాగరాజు, సవిడిబోయిన వెంకటకష్ణ, తల్లపనేని రవీంద్ర, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ ఉన్నారు.

మాట్లాడుతున్న టిడిపి కందుకూరు పట్టణ మాజీ అద్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి -నెల్లూరు :సకాలంలో గుర్తించి చికిత్స తీసుకుంటే కొలరెక్టల్ క్యాన్సర్ (పెద్దప్రేగు సంబంధ క్యాన్సర్)ను నివారించొచ్చని నగరంలోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ అన్నారు. నగరంలో ని అపోలో ఆస్పత్రిలో మంగళవారం కొలరెక్టల్ కేన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. డాక్టర్ శ్రీరామ్ సతీష్ నేతత్వంలో నిర్వహించిన ఈ సదస్సులో హాస్పిటల్ కు చెందిన ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ హరిత, ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ నితీష్ కుమార్ రెడ్డి, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ హిమబింధు పాల్గొని డాక్టర్ శ్రీరామ్ సతీష్ తో కలిసి కొలరెక్టల్ క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఆధునిక జీవనశైలి కారణంగా ఇటీవల ఎక్కువగా కొలరెక్టల్ క్యాన్సర్ (పెద్దప్రేగు సంబంధ క్యాన్సర్) యువతకు ఎక్కువగా సోకుతుండటం బాధా కరమన్నారు. యువత ఆధునిక పోకడలకు అలవాటు పడకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిలో ముందుకెళితే ఇలాంటి కేన్సర్లకు దూరంగా ఉండవచ్చునని చెప్పారు. పెద్దప్రేగులోని ఏదో ఒక భాగంలో పుండుగా ఈ క్యాన్సర్ ప్రారంభమవుతుందన్నారు. మలంలో రక్తం రావడం, ఎక్కువగా బరువు తగ్గిపోవడం, నిరంతరం కడుపునొప్పిగా ఉండటం, వాంతులు అవుతుండటం కొలరెక్టల్ క్యాన్సర్ కు లక్షణాలని గుర్తించాలని సూచించారు. అలాంటి లక్షణాలు ఉన్న వెంటనే వైద్యులను సప్రందించి స్క్రీనింగ్ పరీక్షలను చేయించుకోవాలన్నారు.అపోలో హాస్పిటళ్లలో కొలరెక్టల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను, చికిత్సలను తక్కువ ఫీజులతోనే చేస్తుందని తెలిపారు. హాస్పిటల్ యూనిట్ హెడ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అపోలో వైద్యులు

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ :పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ఎపి విపత్తుల సంస్థ సూచనల మేరకు దుకాణాలు, సంస్థల్లో పనిచేసే కార్మికులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప కార్మిక కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక పొగతోటలోని జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విపత్తుల నివారణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో రానున్న రోజుల్లో వేసవి ఎండలు ఎక్కువగా ఉంటాయన్నారు. కార్మికుల రక్షణకు యాజమాన్యాలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చల్లని తాగునీరు, వసతి, పని వేళల్లో మార్పులు చేయాలన్నారు. పని ప్రదేశాల్లో ఓఆర్ఎస్, ఇతర మందుల కిట్లు ఉండాలని సూచించారు.నిబంధనలు పాటించని యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :దేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో (ఐపిపి) ఒకటైన ఎస్.ఇ.ఐ.ఎల్. ఎనర్జీ ఇం డి యా లిమిటెడ్ సారథ్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించింది. అపోలో హాస్పిటల్ ఆధ్వర్యంలో మం డలం లోని మాచర్లవారి పాలెం గ్రామంలో ఈ మెగా వైద్య శిబి రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మెగా వైద్య శి బిరాన్ని ఎస్ .ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సిఎస్ఆర్ నిధు ల సహకారంతో అపోలో టెలి మెడిసిన్ నెట్వర్కింగ్ ఫౌం డేషన్ (ఏ.టీ.ఎ న్.ఎఫ్) వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ వైద్యులు,ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మాదాల రూపేష్, జనరల్ ఫిజీషి యన్ డాక్టర్ సుహేల్ భాష పాల్గొని రోగులకు వైద్య పరీ క్షలు నిర్వ హించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరానికి గ్రామంలోని ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

గుడ్లూరులో అంధకారం

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండల కేంద్రంలో అంధకారం నెలకొంది. వెలగని వీధి దీపాలకు వెంటనే మరమ్మతులు చేయాలని, గుడ్లూరు నుంచి రాజుపాలెం వెళ్లే మార్గ మధ్యంలో సచివాలయం దగ్గర నుంచి ఎంఎస్ఆర్ కాలేజీ, గిరిజన కాలనీ వరకు గాఢాంధకారంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.మరుగు ఎక్కువగా ఉండటం వల్ల విష పురుగులు సంచరిస్తుంటాయని, రాత్రి వేళల్లో వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని వాపోతునాన్రు. చిన్న చెరువు సమీపంలో మిట్టపాలెం లో ఉన్న స్తంభాలకు వీధిలైట్లు వెలగడం లేదని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగించాలని కోరుతున్నారు.

పారిశుధ్యం నిర్వహణకు చర్యలు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండల కేంద్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తం అనే ప్రజాశక్తి కథనంపై అధికారులు స్పందించారు.గుడ్లూరు మండల కేంద్రంలో గుడ్లూరు నుంచి తెట్టువైపుకు వెళ్లే రహదారి వెంబడి ఉన్న చెత్తను తీసేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ చెత్తను ప్రొక్లెయిన్ సహాయంతో తొలగించారు. గుడ్లూరు శివారులో మామిడి చెట్ల దగ్గర రహదారికి ఇరువైపులా రోడ్డు వెంబడి ఉన్న చెత్తను, జంగిల్‌ను తొలగించారు. గుడ్లూరు మిట్టపాలెం గ్రామంలోని ఏనుగుల దోరువు దగ్గర ఉన్న మంచినీటి బావిని శుభ్రపరచాలని స్థానికులు కోరుతున్నారు. రాళ్లపాడు వాటర్ పైపులైను నుండి వచ్చే నీరు ట్యాంకులోకి వెళ్లే సందర్భంలో ట్యాంకు శుభ్రం చేయని కారణంగా రాళ్లపాడు నీళ్ల మురికినీరుగా వస్తున్నాయని, వాటర్ స్వచ్ఛంగా వచ్చేలా ట్యాంకును శుభ్రపరచాలని కోరుతున్నారు. మండల కేంద్రంలో చెత్తను తొలగించే కార్యక్రమంలో గుడ్లూరు పంచాయతీ సెక్రెటరీ ఎన్ .నరేష్ . గుడ్లూరు గ్రామ సర్పంచ్ పాలకీర్తి శంకర్ పాల్గొన్నారు.

చెత్త తొలగిస్తున్న దృశ్యం

నేడు ఉప సర్పంచ్ ఎన్నికకు రంగం సిద్ధం

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు మండలం, ఇనమడుగు మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పదవికి గురువారం ఎన్నికకు రంగం సిద్ధమైంది. గతంలో ఉప సర్పంచ్‌గా పనిచేసిన ఎస్. మణికంఠ రెండున్నర సంవత్సరాల తర్వాత తన పదవికి రాజీనామా చేయడంతో ప్రస్తుతం ఈ ఎన్నిక అనివార్యమైంది. మొత్తం ఈ గ్రామ పంచాయతీకి సంబంధించి 14 వార్డులు ఉండగా.. గతంలో జరిగిన ఎన్నికల్లో 8 వార్డులు వైసీపీ, 6 వార్డులు టీడీపీ కైవసం చేసుకుంది. సర్పంచ్‌గా వైసీపీ అభ్యర్థి ప్రభమ్మ ఎన్నికయ్యారు. ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా వైసీపీలో జిమ్మిపాళెంలో గెలిచిన వార్డు సభ్యురాలు టీడీపీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో జాయిన్ అయ్యారు. దీంతో రెండు పార్టీలు సమాన బలాయ్యారు. సర్పంచ్‌తో కలుపుకుంటే వైసీపీకే మెజార్టీ ఉంది. గురువారం ఉదయం 11 గంటలకు పటిష్టమైన బందో బస్తు మధ్య ఈ ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహిస్తున్నారు. ఈ ఉప సర్పంచ్ ఎన్నికకు ఎన్నికల అధికారిగా ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే వార్డు సభ్యులందరికీ పంచాయతీ ద్వారా ఉప సర్పంచ్ ఎన్నికకు రావాలని లిఖిత పూర్వక ఆదేశాలు కూడా పంపడం జరిగింది. ఒక వేళ కోరం లేకపోయినా అనివార్య పరిస్థితుల్లో వాయిదా పడ్డ తక్షణం ఈ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. దీంతో ఎన్నికల అధికారులు గురువారం జరగబోయే ఎన్నికలు సంబంధించి పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టారు.

శక్తి యాప్ మహిళల భద్రతకు ఉపయోగకరం

ప్రజాశక్తి-కోవూరు: రాష్ట్రంలోని మహిళలు, చిన్నారుల భద్రత, రక్షణ కోసం ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా నూతనంగా శక్తి యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, దీనిని మహిళలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోవూరు సిఐ వి. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు ఎక్కడైనా ఆపదలో చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ఓపెన్ చేసి ఆండ్రాయిడ్ ఫోన్లలో ఎస్ఓఎస్ ఆప్షన్ నొక్కితే 10 సెకన్ల వీడియో, ఆడియో ఆటోమేటిగ్గా ఆ రికార్డు అయి సంఘటనా స్థల లొకేషన్‌తో సహ పోలీస్ కంట్రోల్ రూంకు చేరుతుందన్నారు. బాధితురాలు ఏ పరిస్థితుల్లో ఉన్నారో పోలీసులకు అర్థం అవుతుందని, నిమిషాల వ్యవధిలో వారు ఘటనా స్థలానికి వచ్చి ఆపదలో ఉన్న మహిళను రక్షిస్తారన్నారు. ముఖ్యంగా మహిళలు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి! ఆటోల్లో గాని, క్యాబుల్లో గాని ఇతర వాహనాల్లో ఒంటరిగా ప్రయాణించే సమయాల్లో ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసు స్టేషన్‌కు వెళ్లలేని అవసరం లేకుండా ఈ యాప్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు కూడా చేయొచ్చన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని మహిళలు తమ ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్లో డౌన్‌లోడ్ చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

దోమల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం: దోమల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అప్పుడే దోమలను నివారించగలమని చైర్ పర్సన్ మోర్ల సుప్రజా సూచించారు. స్థానిక పట్టణ పరిధిలో 13వ వార్డు ఎస్.ఎస్ కాలువ మండలం పరిసర ప్రాంతంలో బుధవారం దోమల బెడదను పరిష్కరించేందుకు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలను నివారించేందుకు ప్రజల సహకారం కూడా అవసరమన్నారు. అనుమతి లేని ప్లాస్టిక్ వాడొద్దని, కాల్వల్లో ..., కొబ్బరి బోండం లాంటి వ్యర్థ పదార్థాలను డ్రైనేజీ కాలువలలో వేయడం వల్ల మురుగునీటి ప్రవాహానికి అడ్డుపడి దోమలు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. చైర్ పర్సన్ ఆధ్వర్యంలో నీరు నిల్వ ఉన్నచోట దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు డ్రెయినేజీ కాలువలో ఆయిల్ బాల్స్, మస్కిటో కిల్లర్‌తోపాటు, లిక్విడ్ స్ప్రే చేయించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రిన్ ఖాన్, కౌన్సిలర్లు చీర్ల ప్రసాద్, షేక్ రహమత్ బాషా, బెలూం మల్లారెడ్డి, కత్తి శ్రీదేవి, టిడిపి నాయకులు పర్వీన్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి -వరికుంటపాడు :మండలంలో వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతూ తప్పకుండా తమ రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి ఆధార్ తరహా 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య కోసం ఈ నెల ఆఖరిలోగా నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. వ్యవసాయ పథకాలు అయినటువంటి పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, రాయితీపై సూక్ష్మ సేద్య వ్యవసాయ పరికరాలు, అలాగే సబ్సిడీపై విత్తనాలు, సూక్ష్మ పోషకాలు, ఎరువులు పొందుటకు రైతులు తప్పనిసరిగా విశిష్ట గుర్తింపు సంఖ్య కలిగి ఉండాలని తెలిపారు. మండలంలో వ్యవసాయ భూమి కలిగి ఇతర ప్రాంతాలకు తాత్కాలిక వలస వెళ్లిన రైతులు కూడా ఈ విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ చేసుకునేలా గ్రామాలలో వ్యవసాయ సిబ్బందితో కలిసి బుధవారం అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ నాయకులు, పెద్దలు సహకారంతో వివిధ ప్రాంతాలకు జీవనోపాధి కోసం వలస వెళ్లిన రైతులను గుర్తించి వారందరికీ త్వరితగతిన విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ పూర్తిచేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియచేశారు.

కౌలు రైతులకు రక్షణ చట్టం తేవాలి

ప్రజాశక్తి-బిట్రగుంట: కావలి ఎన్నికల సందర్భంగా ఎన్‌డియే కూటమి కౌలు రైతులకు రక్షణ చట్టం తెస్తామని హామీ ఇచ్చారని, ఇంత వరకు అచరణలోకి తీసుకురాలేదని బుధవారం బుడమగుంట సచివాలయం సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు. ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రల్లో అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. కౌలు రైతులకు నూతన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పార్మర్ రిజిస్టర్లో కూడా కౌలు రైతులను నమోదు చేయటం లేదన్నారు. పార్మర్ రిజిస్టర్‌లోనైనా రైతులకు మాత్రమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వ్యవసాయ ఉద్యాన పిఎం కిసాన్ ,అన్నదాత సుఖీభవ పథకాలు బ్యాంక్ లు జారీ చేసే సున్నా వడ్డీ పంట రుణాలు వర్తిస్తాయని చెప్పుతున్నారు. .అత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోయిన పంచనామా రిపోర్డ్ అదరంగా భాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి అదుకోవాలన్నారు.కార్యక్రమంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు , నారయణ స్వామి, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ పావని

అధికారులు హాజరు కావాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం ఎస్‌సి, ఎస్‌టి, అట్రాసిటీ చట్టాలను పటిష్టంగా అమలు చేయడం అధికారులందరూ బాధ్యతగా నిర్వహించాలని ఆత్మకూరు ఆర్‌డిఒ బి పావని. పేర్కొన్నారు. బుధవారం ఆర్‌డిఒ కార్యాలయంలో డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిఎస్‌పి వేణుగోపాల్ తో కలిసి ఆమె ఈ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పావని మాట్లాడుతూ పౌర హక్కుల పరిరక్షణ చట్టం మేరకు దళితులు ఎక్కడ ఎలాంటి అన్యాయానికి గురికాకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు చట్టం మేరకు చట్టం మేరకు పని చేయాలని కోరారు. పథకాలు సమిష్టి కృషితోనే ఎస్సీ,ఎస్టీ,లకు సమన్యాయం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో దళితులు అన్యాయానికి గురవుతుంటారని, అలాంటివి జరగకుండా ఉండాలంటే ప్రతినెలా క్రమం తప్పకుండా గ్రామీణ ప్రాంతాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ముఖ్యంగా పంచాయతీరాజ్ , ఆర్డబ్ల్యూఎస్ , ఇరిగేషన్ తప్పనిసరిగా ఈ సమావేశాల్లో పాల్గొనేలా ఆయా మండలాల తహశీల్దార్లు కృషి చేయాలని సందర్భంగా తెలియజేశారు. త్వరలోనే అన్ని మండలాల్లో ఎస్సీ ఎస్టీల కోసం ప్రత్యేకంగా ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి ఆధార్ కార్డులు అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. పెంచల నరసయ్య మాట్లాడుతూ 1955 పౌర హక్కుల చట్టం మీద షెడ్యూల్ కులాలు , షెడ్యూల్ తెగలు చట్టంపై విస్తత స్థాయి లో గ్రామీణ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీ లకు సమాజంలో సమానత్వం కోసం కృషి చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి దళిత కాలనీలలో భూ సమస్యలను పరిష్కరించాలి. గౌరవ మంత్రివర్యులు ఆనం రామ నారాయణరెడ్డి సహకారంతో మండల కేంద్రాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక వికాస భవనాలకు స్థలం కేటాయించాలన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం లో దళితుల సమావేశాలకి , పెళ్లిళ్లకు, ఫంక్షన్లకు , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి, స్థలం, భవన నిర్మాణం కోసం ఈ సందర్భంగా వారు కోరారు ఎస్సీ ఎస్టీ కాలనీలలో ఆధార్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలు నోచుకోలేక అవస్థలు ఎదుర్కొ ంటున్నారు. వారికి అధికారులు ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి వారికి ఆధార్ కార్డులు ఇప్పించాలని సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఆత్మకూరు, సంగం, ఉదయగిరి , రాపూరు, సిఐలు ఎం. గంగాధర్, వేమారెడ్డి, సత్యనారాయణ, పలు మండల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇప్పించాలి


ఉదయగిరిలో


బుచ్చిలో

ప్రజాశక్తి-ఉదయగిరి
వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్‌లను ముత్తుకూరులో కాకుండా యధా విధంగా ఆత్మకూరులో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు సిఐటియు ఆటో కార్మిక సంఘ నాయకులు గడ్డం నాగేశ్వరరావు, ఎంపిటిసి కాకు విజయ, సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్స్ సంబంధించి సెన్సార్ ట్రాకింగ్ సిస్టం ను అమలు చేసే దాంట్లో భాగంగా ఆత్మకూరులో ఉన్న కార్యాలయాన్ని ముత్తుకూరు తరలించడం వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు కావాలంటే వ్యయ ప్రయాసలతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ పద్ధతి వలన జిల్లా కేంద్రానికి దూరంగా ఉండే దాదాపు 120 కిలోమీటర్ల నుండి ఆటో కార్మికులు, టాక్సీ కార్మికులు, లారీ కార్మికులు వాళ్ళ వాహనాలను జిల్లా కేంద్రానికి తీసుకుని వచ్చి ఫిట్నెస్ చేపించుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. దీనివలన వాహన యజమానులకు విపరీతమైన ఆర్థిక ఇబ్బందులతో పాటు ఒక్క రోజులోనే వాహనాలన్నిటికీ ఫిట్నెస్ సర్టిఫికెట్లు వస్తాయి అనేటటువంటి భరోసా కూడా లేదన్నారు. ఈ పద్ధతి వలన వాహన యజమానులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. కాబట్టి ఎమ్మెల్యే మా విజ్ఞప్తిని పరిశీలించి ఆత్మకూరులో ఏ విధంగా ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇస్తున్నారో ఆ విధంగానే సెన్సార్ ట్రాకింగ్ సిస్టం ని ఏర్పాటు చేసి వాటి ద్వారా వాహనదారులకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇవ్వాల్సిందిగా మెట్ట ప్రాంత వాహనదారులు ఆదుకోవాలని కోరారు. అనంతరం వెనుకబడిన మెట్ట ప్రాంతమైన ఉదయగిరిలో తాగు,సాగునీరు వరప్రసాదమైన సీతారాం సాగర్ నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. ఈ నిర్మాణం 8 టిఎంసిల సామర్థ్యం కలిగి 80 వేల ఎకరాలకు తాగునీరు అందుతుం దన్నారు. రెండు లక్ష మందికి తాగునీరు అందుతుందన్నారు. సీతారాంపురం నుంచి జలదంకి వరకు ఈ నిర్మాణం తాగు, సాగునీరు పారుదల అందుతుందన్నారు. ఈ ప్రధానమైన సమస్యను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం
వాహనదారులకు ఫిట్నెస్ సర్టిఫికెట్లను ప్రభుత్వ ఆర్‌టిఎ కార్యాలయంలోనే ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున డిమాండ్ చేశారు . స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో ఫిట్నెస్ సర్టిఫికెట్లు ప్రయివేటు వారికి ఇవ్వవద్దని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్‌టిఎ కార్యాలయాల్లోని ఇవ్వాలని తహశీల్దార్‌కు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సర్టిఫికెట్లు ప్రైవేటు ఏజెన్సీ ద్వారా ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇవి ఏప్రిల్ ఒకటి నుండి అమలులోకి వస్తాయని తెలిపారు. దీనివల్ల జిల్లాలో అన్ని ప్రాంతాల్లోని వాహనదారులు తమ వాహనాల ఫిట్నెస్ కోసం ముత్తుకూరు దగ్గర ఉన్న కప్పలదొరువులో ఏర్పాటుచేసిన సెన్సార్ ట్రాకింగ్ కి వెళ్లి ఫిట్నెస్ చేయించుకోవాలన్నారు. దీనివల్ల సుదూర ప్రాంతం నుండి వచ్చేవారికి ఇబ్బందులు ఉంటాయని తెలిపారు. ఈ ప్రయివేట్ ట్రాకింగ్ సిస్టం తో వాహనంలో అన్ని రకాల పార్టులు బ్రాండెడ్‌ఉండాలని అట్ల లేనిచో ఎప్సి ఉండదని తెలిపారు.అర్హులైన ఆటో డ్రైవర్ల అందరికీ వాహన మిత్ర ఇవ్వాల న్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ట్రాన్స్‌పోర్టు బిల్లును రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ జానీబాషా, ఆటో యూనియన్ నాయకులు రాధయ్య, మల్లికార్జున, రమేష్, నాగరాజు, ఖాజా రసూల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి
పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల ను పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు మూలే పద్మజా వినయ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటిగా మూలే పద్మజ వినయ్ రెడ్డి పరిషత్ నిధుల నుంచి ఏ కార్యక్రమాలు చేపట్టబోయేది సభ ముందు ఉంచారు. ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, రోడ్లు డ్రెయినేజీకి అధిక ప్రాధాన్యత నిస్తూ నిధులు కేటాయించారు. అదేవిధంగా ఉదయగిరి మండలానికి సంబంధించిన కొండ కింద పల్లె గ్రామాలకు, సంబంధించిన 3.5 కిలోమీటర్ల రోడ్డు, గండిపాలెం ప్రాజెక్టు అభివృద్ధి, కుర్రపల్లి టు కృష్ణాపురం రోడ్డుకు సంబంధించిన బ్రిడ్జిల ఏర్పాటు, ఉదయగిరి పట్టణ పరిధిలోని డ్రెయినేజీ, సి హెచ్ సి లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సర్వసభ్య సమావేశంలో, వేదిక ముందు ఉంచిన అభివృద్ధి పనులు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అన్ని శాఖల అధికారులు శాఖల పరంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. . అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను రాష్ట్ర అర్గానేజింగ్ సెక్రటరీ మాజీ జెడ్పీటీసీ చెంచల బాబు యాదవ్, శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు.

నినాదాలు చేస్తున్న దృశ్యం

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-బిట్రగుంట: కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని, సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కావలి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం కమిషనర్ శ్రావణ్ కుమార్ అర్జీనీ అందజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి గోపాల్ మాట్లాడుతూ కావలి పట్టణంలో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికుల పై శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పలు రకాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. ఎక్కడా లేని విధంగా వీరు వ్యవహరిస్తున్నారన్నారు. ఇద్దరూ ముగ్గురు చేయాల్సిన పనిని ఒకరి చేత చేయిస్తూ కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారని, ఇదేమని కార్మికులు ప్రశ్నిస్తే ఖచ్చితంగా చేయాల్సిందే అంటూ ఒకరే చేయాలంటూ చేయకపోతే ఇళ్లకు పొమ్మని బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. బెదిరించడం చాలా దుర్మార్గమని, ఇద్దరు వేయాల్సిన పుష్కార్డును ఒక మహిళా కార్మికులు చేత వేయించడం ఇదేమి పద్ధతిని, ఏ బెదిరించడంటీలో లేని విధానాన్ని కావలి మున్సిపాలిటీలో ఇన్స్పెక్టర్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ పద్ధతికి స్వస్తి చెప్పాలన్నారు. కార్మికుల తరఫున యూనియన్ నాయకులు ప్రశ్నిస్తే వారిని కూడా రోజుకొక ప్రాంతాలకు మార్చి చేయాల్సిందే ఇక్కడ పనులు అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని ఇలాంటి బెదిరింపులు వెంటనే ఆపాలని తెలిపారు. కార్మికులు రోజు పట్టణంలో శుభ్రం చేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతున్న కార్మికులను అధికారులు ప్రభుత్వాలు ఎవరు చేయలేని పని కార్మికులు చేస్తున్నారని కార్మికుల పని చాలా గొప్పదని చెబుతూ ఇలా అధికారులు వారిని ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలన్నారు. ఇప్పటికైనా శానిటరీ ఇన్స్పెక్టర్లు వారి పద్ధతి మార్చుకోవాలని కార్మికులకు న్యాయం జరిగేటట్లు కమిషనర్ చూడాలని, ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఇలాంటి చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకొని వెళతామన్నారు. కార్మికులకు సిఐటియు అండగా ఎప్పుడూ ఉంటుందన్నారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి. పెంచలయ్య, పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, యూనియన్ నాయకులు తురక శీనయ్య, కె. బాబు, ఒంగోలు రమేష్, ఎన్. క్రాంతి కుమార్, మహిళా నాయకులు చిన్నమ్మ, నారాయణమ్మ, జ్యోతి, రాగమ్మ తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

రికార్డులను సమర్ధవంతంగా నిర్వహించండి

ప్రజాశక్తి-ఎంఎస్‌పేట :మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, అనుమసముద్రం సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జి కస్తూరి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తూచా తప్పకుండా అందించాలన్నారు. రికార్డులను సమర్ధవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. చౌట భీమవరం గ్రామపంచాయతీకి సంబంధించిన తిమ్మా నాయుడు పల్లి మినీ అంగన్వాడీ పోస్టు, అనుముసముద్రం 1 హెల్పర్ పోస్టు ఖాళీగా ఉందని తెలిపారు. అనుసంధానం సెక్టార్ కి సంబంధించి సాక్ష్యం అంగన్వాడి కింద రెండు సెంటర్లు మంజూరయ్యాయని తెలిపారు. అవి ఒకటి దూబగుంట, రెండవది పెద్దబ్బీపురం అంగన్వాడి కేంద్రాలుగా సెలెక్ట్ అయ్యాయని తెలిపారు.. ఈ సాక్ష్యం అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ అంగన్వాడీ కింద కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి, ఆర్గానిక్ కూరగాయలను ఎలాంటి పురుగు మందులను వాడకుండా పండించి, పండిన పంటలను గర్భిణులకు పంపిణీ చేస్తామన్నారు. అంతేకాకుండా అవే కూరగాయలను అంగన్వాడీ స్కూల్ పిల్లలకు వండి పెట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సెక్టార్ మీటింగ్లో అంగన్వాడీ కేంద్రాల్లోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా కార్నివాల్

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఆర్ ,ఎస్, ఆర్, కార్నివాల్ పేరుతో యూత్ హంగామా క్యాప్షన్ తో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. వి ,ఎన్ ,రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ జ్యూక్ బాక్స్, ఫుడ్ కోర్ట్, కూల్ డ్రింక్ స్టార్, రింగ్ రాజా, కాయిన్ ఇన్ బకెట్, ఆర్ ఎస్ ఆర్ షాపింగ్ మాల్ అనే

స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులలో వ్యాపార లావాదేవీలు, లౌక్యం తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. పై స్టాల్స్ లో జ్యూక్ బాక్స్ సౌండ్లతో కాలేజీ మొత్తం ప్రతి ధ్వనులతో, ఫుడ్ కోర్ట్ గుమగుమలతో, కూల్ డ్రింక్ స్టాల్ రకరకాల హిమక్రీములతో, ఆర్ ,ఎస్, ఆర్, షాపింగ్ మాల్ బాగా ఆకట్టుకు న్నాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎఒ ఆర్‌వి రమణారెడ్డి, కార్నివాల్ సమన్వయకర్త వి. సునీల్ రెడ్డి, అన్నీ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-బిట్రగుంట: కావలి పట్టణం నివాసులు ప్రముఖ వ్యాపారవేత్త, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, సంయుక్త సేవా సంస్థ గౌరవ సభ్యులు వేలూరు జయచంద్ర నాయుడు పుట్టిన రోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ కార్యాల యంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి హరినాథ్ రెడ్డి , సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని విద్యార్థులకు భోజనం పంపిణీ చేశారు.

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-ఉలవపాడు: స్థానిక మండల కార్యాలయంలో బుధవారం ఇటీవల నూతన తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన టి శ్రీనివాసులను మండల డీలర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానిం చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల పరిధిలో వికెవైసీ కానీ రేషన్ కార్డులను తమ పరిధిలోని డీలర్లు ఈ పాస్ మిషన్ ద్వారా ఈ కేవైసీ వెంటనే చేయిం చాలని పేర్కొన్నారు. ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని అలా చేయని కార్డులకు రేషన్ రాదని తెలిపారు. కార్యక్రమంలో మండల డీలర్స్ పాలవల్లి శ్రీనివాసు రెడ్డి, సయ్యద్ షాజహాన్, మార్టూరు కోటేశ్వరరావు, బడితల శివకుమార్, వెలిచెర్ల ప్రభాకర్, టి .శ్రీనివాసులు, అంకమ్మ నాయుడు, శ్రీనివాస నాయుడు, ధన్యాసి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ కార్యాలయంలో పరిశీలన

ప్రజాశక్తి-సంగం: స్థానిక హౌసింగ్ కార్యాలయాన్నీ ఇఇ మోహనరావు బుధవారం సందర్శించారు. కార్యాలయం లో రికార్డులు పరిశీలించి .. ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఏ ఈ గౌస్ మొహిద్దీన్‌తో చర్చిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రాయితీని హౌసింగ్ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 75 వేల రూపాయలు, బీసీ లబ్ధిదారులకు 50 వేల రూపాయలు రాయితీని అందిస్తుందని తెలిపారు.లబ్ధిదారులు రాయితీని సద్వినియోగం చేసుకుని నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి జూన్ 12 వ తేదీన సిఎం చంద్ర బాబు నాయుడు ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమం లో హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్సపొందుతున్న దృశ్యం

విఒఎ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-కోవూరు: మండల పరిధిలోని గంగవరంలో పని చేస్తున్న విఒఎ మన్నేపల్లి వెంకట శేషమ్మను అదే గ్రామని కి చెందిన టీడీపీ నాయకులు కొందరు ఆమెపై అత్యుత్సాహంగా వేధింపులకు గురిచేయడంతో బుధవారం ఆమె ఆత్మ హత్యత్నం కు పాల్పడింది. వివరలలోకి వెళితే, మంగళవారం ఏపీడిపి అధికారిణి తనిఖీ చేసిన అనంతరం, విఒఎ మన్నే పల్లి వెంకట శేషమ్మ, పై నిధులు స్వాహా చేసిందని, అవినీతి ఆరోపణలు మోపడంతో, అమె బుధవారం పురుగులు మందు సేవించి ఆత్మహత్య యత్నంకు పాల్పడింది. దీనికి తోడు స్థానికులు టిడిపి నాయకులు కూడా ఒత్తిడి ని ఆమెపై తెచ్చారు. ఇటు డిపార్టమెంట్ అధికారిణి, మరో వైపు స్థానిక టిడిపి నాయకుల ఒత్తిడిని తెచ్చారని చెప్పొచ్చు. దీనిపై విచారణ జరిపి బాధితురాలుకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు

నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట: క్రైస్తవ మత బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిని పై నిష్పక్షపాత గా విచారణ నిర్వహించాలని బోగోలు మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంట సాంసంగ్ బాబు పేర్కొన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల దారుణ ఘటనపై బోగోలు మండలంలోని పాస్టర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సురేష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాంసంగ్ బాబు మాట్లాడార

ప్రవీణ్ మృతి బాధాకరం

ప్రజాశక్తి-కలిగిరి : పాస్టర్ ప్రవీణ్ మృతి బాధాకరమని ప్రముఖ క్రైస్తవ ప్రసంగికులు డాక్టర్. జడ వసంత బాబు పేర్కొన్నారు. పగడాల ప్రవీణ్ మరణం విషయంలో మండి పడ్డారు, ప్రవీణ్ మరణం రోడ్డు ప్రమాదమైతే హెల్మెట్ కు దెబ్బ తగలకుండా ముఖమంత దెబ్బలున్నట్లు తెలిపారు. ప్రవీణ్ మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

మృతుడి కుటుంబానికి పార్టీ అండ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని సోమరాజు పల్లి గ్రామంలో టిడిపి కార్యకర్త కాకి సునీల్ కుమార్ (40) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సోమరాజుపల్లి టిడిపి నాయకులు దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మృతుని కుటుం బాన్ని స్థానిక టిడిపి నేతలతో కలిసి పరామర్శించారు. మట్టి ఖర్చులకు 5000 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి టిడిపి తోపాటు విపిఆర్ ట్రస్ట్ ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి విషయం తెలిపామని సునీల్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు.

పొగాకు బేళ్లు వేలం

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని డీసీపల్లి పొగాకు వేలం కేంద్రానికి డీసీపల్లి క్లస్టర్ కు చెందిన రైతులు 603పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకొచ్చారు. 563బేళ్లను పలు కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 28పొగాకు బేళ్లను తిరస్కరించారు. వాటిలో ఎన్ బి 23సీఆర్ 05కాగా అధిక బరువుతో ఉన్న 12బేళ్లను వేలా నికి తిరస్కరించారు.కిలో పొగాకు గరిష్ట ధర రూ.280,కనిష్ట ధర రూ 260.సగటు ధర 274.20నమోదు కాగా వేలంలో 12మంది కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నట్లు వేలం నిర్వహణఅధికారిణ రాజశేఖర్ తెలిపారు.

ఐడి కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలంలోని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ కూరపాటి శ్యామ్ దాన్‌కొత్తగా నియమితులైన సభ్యులకి ఐడి కార్డులో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యామ్ దాన్ మాట్లాడుతూ ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ గురించి తెలియజేస్తూ ఏ విధంగా సమాజంలో నడుచుకోవాలి ,ప్రజలకి మనం ఎలా ఉపయోగపడాలి అనే విషయాలపై సలహాలు, సూచనలు చెప్పడం జరిగింది . జిల్లా డిస్ట్రిక్ట్ చీఫ్ దాసరి సునీల్ మాట్లాడుతూ మానవ హక్కుల గురించి సమాజానికి తెలియజేయాలని, మానవ హక్కులు ఎక్కడైతే ఉల్లంఘన జరిగిందో అక్కడ తప్పనిస రిగా వెళ్లి మానవ హక్కులంటే ఏంటి ప్రజలకి అవగాహన కల్పించే కార్యక్రమాలు చేయాలన్నారు.కార్యక్రమంలో నూరుద్దీన్, జాయింట్ రవిచంద్ర, , సురేష్, అనురాధ పాల్గొన్నారు.

గంధమహోత్సవం

ప్రజాశక్తి-ఎంఎస్‌పేట: మండలంలోని హసనాపురం గ్రామ పంచాయతీలో కొండతిప్ప పై శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యదినా షేక్ అబ్దుల్ సుభహాన్ సాహెబ్ స్వాముల వారి గంధ మహోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా జరి గింది. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు ముత్తవలి షేక్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ గంధ మహోత్సవ సందర్భంగా హస్నాపూర్ గ్రామంలోని ప్రజలందరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ధాన్యం కొనేందుకు సిద్ధం

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలంలో రైతుల పండించిన పంటను కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు పేర్కొన్నారు. బోగోలు మండలంలోని రైస్ మిల్లును సి ఎస్ డి టి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులు ఎవరు అదేరా పడవద్దని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో కావలి నియోజకవర్గం లోని రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా ఏర్పాట్లు చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద చిన్న చిన్న సమస్యలు వచ్చాయని తమ దృష్టికొచ్చాయని తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్ సుధీర్ బాబు తదితరులు ఉన్నారు.

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-సంగం: నెల్లూరు నుండి కొండాపురం వెళ్లే ఆర్టీసీ బస్సులో డ్రైవర్ అహ్మద్ బాషా స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారు.వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ ప్రమాదం జరగకుండా సంగం వద్ద హై వే పై చాకచక్యంగా బస్సును పక్కకు తీసుకొచ్చి నిలివేశారు. డ్రైవర్‌ను స్థానిక పి హెచ్ సి కి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు వైద్యశాలకు తరలించారు.కండక్టర్ ప్రయాణికులను సురక్షితంగా వేరొక బస్సులో పంపించారు. అస్వస్థతకు గురైనా కూడా ప్రయాణికులను సురక్షితంగా కాపాడిన డ్రైవర్ ను ప్రయాణికులు అభినందించి..ఆయన క్షేమంగా ఉండాలని కోరుకున్నారు.

అసోసియేషన్‌ను బలోపేతం చేస్తా

ప్రజాశక్తి-కోవూరు: ఆంధ్ర ప్రదేశ్ పశు సంవర్ధక శాఖ అధికారుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా కోవూరు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్యను నెల్లూరులో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ పదవిలో ఈయన రెండు సంవత్సరాల పాటు కొనసాగుతారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేసేలా తనవంతుగా గట్టిగా కృషి చేస్తానన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. గతంలో డాక్టర్ కృషి మౌర్య జిల్లా వీఏఎస్ అసోసియేషన్లో రెండు సార్లు జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ కృష్ణమౌర్యను సహచర వైద్యులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

వైద్యపరీక్షలు చేస్తున్న దృశ్యం

మెగా వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని పడుగుపాడు ఎపిఎస్ ఆర్టీసీ జోనల్ వర్క్‌షాపులో కార్మికుల ఆరోగ్య భద్రతపై బుధవారం మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో మెడికవర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ బాలకృష్ణ, బాక్టర్ గోకుల్ సబికేత్లు జోనల్ వర్క్‌షాపులో పనిచేస్తున్న 170 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య మెరుగుదలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి అసోసియేషన్ నాయకులు ఎల్లయ్య, రమేష్, రామయ్య, రమణయ్య, రిటైర్డ్ టీచర్ జనార్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడే ఉచిత కేన్సర్ పరీక్ష శిబిరం

ప్రజాశక్తి- బిట్రగుంట: బిట్రగుంట అక్షయ ఉమెన్స్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షురాలు బాల శైలజ ఆధ్వర్యంలో గురువారం విశ్వనాథరావు పేటలోని ఎస్ఆర్‌కె స్కూల్ పక్కన ఉన్న తన నివాసంలో ఉచిత వైద్య శిబిరాన్ని హెచ్ ,సి ,జి ,ఎం, ఎన్ ,ఆర్, కేన్సర్ సెంటర్, ఒంగోలు. వారి సహకారంతో ఉచిత కేన్సర్ పరీక్షలను నిర్వహిస్తు న్నారని తెలిపారు. ఈ సందర్భ ంగా బాల శైలజ మాట్లాడుతూ మండలంలోని ప్రజలు కోసం ఉచితంగా కేన్సర్ పరీక్షలను నిర్వహిస్తు న్నారని, పరీక్షలు చేయిం చుకునే వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ముఖ్య ంగా మహిళలు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని తెలిపారు.

In The Court of The Principal Junior Civil Judge : Gudur
O.S.No. 240 / 2020
Pasupuleti Prasad - Plaintiff
Vs
Manepalli Lokesh Babu - Defendant
Notice to Defendant
Manepalli Lokesh Babu,
S/o **Uma Devi,** Thogata Street (Ramamandiram Veedhi), Podalakur, SPSR Nellore District-524345.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తేది: 15-04-2025** న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥ లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వి. ఉపేంద్ర రావు, బి.కాం., బి.ఎల్.,
బి.వి.సతీష్ కుమార్, బి.ఎస్‌సి., ఎల్.,ఎల్.బి.,
వాది తరపు న్యాయవాదులు, నెల్లూరు.